
హైదరాబాద్ వార్త



## అత్యంత వైభవంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం



శ్రీ మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు

**మైలార్‌దేవ్‌పల్లి,డిసెంబరు 24 ప్రభాతవార్త :** శ్రీ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడలో ఆదివారం బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు అడిగే రాజు,అడిగే ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ మల్లన్న కళ్యాణ మహోత్సవంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ శ్రీ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరు కుంటున్నానని తెలిపారు.బిజెపి సీనియర్ నాయకులు అడిగే మారప్ప,బిఆర్ఎస్ నాయకులు అడిగే అర్జున్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఓల్డ్‌సిటీ మెట్రోరైల్‌పై చిగురిస్తున్న ఆశలు

## -ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో తొలగనున్న అడ్డంకులు
## -అభివృద్ధి చెందనున్న వ్యాపారాలు, పర్యాటక సందర్శనలు

**హైదరాబాద్, డిసెంబర్ 24 ప్రభాతవార్త**

దాదాపు ఏడు సంవత్సరాలుగా హైదరాబాద్ పాతబస్తీ ప్రజలను ఊరిస్తున్న మెట్రో రైలుపై ఇప్పుడిప్పుడే ఆశలు చిగురిస్తున్నాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేట్టాల్సిన పాతబస్తీ మెట్రో రైలు పనులు ఎంతకూ ప్రారంభం కాకపోవడంతో ఓల్డ్‌సిటీ ప్రజలకు ఎదురు చూపులే మిగిలాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, మెట్రోరైల్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రివ్యూ నిర్వహించడంతో మళ్ళీ ఓల్‌సిటీ మెట్రోపై ఆశలు చిగురిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా పాతబస్తీ ప్రజలు, నేతలు మెట్రోరైల్ కోసం విశ్వప్రయత్నం చేశారు. ఆందోళన కార్యాక్రమాలు చేట్టారు. కాని ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో చివరికి మెట్రోపై ఆశలు వదులుకున్నట్లుగానే భావించాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు మంత్రి కేటీఆర్ కూడా మెట్రోపై రివ్యూ నిర్వహించి రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో నిర్మాణానికి ఉత్సాహం చూపడం, ఇందుకోసం 6వేల 250 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడంతో పాటు పనులు ప్రారంభానికి హెచ్ఎండీఏ నుంచి రూ. 600 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. కాని పాతబస్తీ మెట్రోరైల్ కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఇక ఓల్డ్‌సిటీ మెట్రోరైల్ నిర్మాణంపై ఆశలు వదులుకున్నట్లుగా తెలుస్తోంది. మంత్రి కేటీఆర్ రాయదుర్గం శంషాబాద్‌కు దాదాపు 32 కిలోమీటర్లు పైగా దూరం ఉన్న పనులపై చూపించిన శ్రద్ధ కేవలం 5.5 కిలోమీటర్ల దూరం ఉన్న మెట్రోపై ఉత్సాహం చూపించకపోవడంతో ఓల్డ్‌సిటీ ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాయదుర్గం శంషాబాద్ పనులు ప్రారంభం చేయడానికి సన్నాహాలు చేస్తుండగానే ఎన్నికల నగారా మోగడంతో పనులు టెండర్‌ల ప్రక్రియ వద్దనే ఉండిపోయింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పనులకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాతబస్తీ మెట్రో రైల్‌కు ఉన్న అడ్డంకులు తొలగినట్లుగా కనిపిస్తోంది. మళ్ళీ పాతబస్తీ ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి.

### అడ్డంకులతో పూర్తికాని పాతబస్తీ మెట్రో...

పాతబస్తీ మెట్రోరైల్ ప్రాజెక్టుపట్ల ఓల్డ్‌సిటీ ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. నగంలోనే అనేక ప్రాంతాలలో మెట్రోరైల్ పరుగులు పెడుతుండడంతో ఇక్కడి ప్రజలు నిరాశకు గురవుతున్నారు. మెట్రో కారిడార్‌లలో భాగంగా జూబ్లి బస్టాండ్ నుండి ఫలక్‌నూమ వరకు నిర్మించాల్సి ఉండగా హైద్రాబాద్ ఇమ్లిబన్ బస్టాండు వరకు మాత్రమే నిర్మాణం పూర్తి చేశారు. మిగిలిగ దాదాపు 5 కిలోమీటర్ల దూరం వరకు నిర్మాణం పూర్తి చేస్తే ఫలక్‌నూమా కారిడార్ కూడా పూర్తయ్యేదే. కాని అప్పటి ప్రభుత్వ ఈ నిర్మాణం పట్ల అంతగా ఉత్సాహం చూపలేదు. ఇక్కడ కూడా మెట్రోను ప్రారంభించాలని పాతబస్తీ ప్రజలు ఆందోళన కార్యాక్రమాలు కూడా చేపట్టారు. ఎంతకు పనులు జరుగకపోవడంతో పెద్దయెత్తున నిరసనలు వెల్లువెత్తాయి. మెట్రోరైలు నిర్మాణం కోసం పాతబస్తీ మెట్రోరైల్ జాయింట్ కమిటీని 21 నవంబర్ 2017లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీలో అన్ని రాజకీయ పార్టీల నేతలు సభ్యులుగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు కూడా కమిటీలో ప్రముఖ పాత్ర పోషించడం గమనార్హం. చాలాసార్లు కమిటీ సభ్యులు ఆందోళన కార్యాక్రమాలు చేపట్టడంతో పాటు మెట్రోరైల్ ఎండీని అనేక మార్లు వినతిపత్రాలు కూడా సమర్పించారు. ఆందోళన కార్యాక్రమాలలో భాగంగా ర్యాలీలు, నిరసన కార్యాక్రమాలు, సమావేశాలు జరిపారు. అయినప్పటికి మెట్రో రైల్ పనులు మాత్రం ఒక్క అడుగుకూడా ముందుకు పడలేదు. ఈలోగా 2018లో అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు వచ్చాయి. రెండవసారి కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈసారైనా ఆశలు నెరవేరుతాయని ఆశించారు. మరికొన్నిసార్లు మెట్రోరైల్ ఎండీకి వినతిపత్రాలు సమర్పించారు. హైద్రాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మజ్లీస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌లు కూడా మెట్రోరైల్ నిర్మాణాన్ని జరపాలని కోరారు. అయినప్పటికి ఫలితం లేకపోయింది.

### పాతబస్తీ మెట్రోరైల్ నిర్మాణం పూర్తయితే....

పాతబస్తీ మెట్రోరైల్ కారిడార్ పనులు పూర్తయితే ఓల్డ్‌సిటీలో వ్యాపారాలు ఎంతో అభివృద్ధి చెందుతాయి. ఇక్కడ అనేక రకాల వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు పాతబస్తీలో ఉన్న వ్యాపారాలతో ముడిపడి ఉన్న వ్యాపారాలు అనేకం ఉన్నాయి. శుభాకార్యాలు, పండుగల సమయాల్లో ఇతర ప్రాంతాల నుండి లక్షలాధి మంది పాతబస్తీలో వస్త్రాలు, గాజులు లాంటి వాటితో పాటు నిత్యవసర సరుకులు అతి తక్కువ ధరకు దొరుకుతుండడంతో కొనుగోలు చేయడం కోసం వస్తుంటారు. దీంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో నుండే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలలో పాటు విదేశాల నుండి కూడా ఇక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించడం కోసం అనేక మంది వస్తుంటారు. వీరిలో ఎక్కువశాతం జనాలు వ్యయప్రయాసకోర్చి బస్సులు, ఇతర వాహనాలలో వస్తుంటారు. మెట్రోరైల్ పనులు పూర్తయితే వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుంది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ మెట్రోరైల్ నిర్మణం పట్ల రివ్యూ నిర్వహించడంతో పాటు పాతబస్తీ మెట్రోపట్ల కూడా ఉత్సాహం చూపిస్తుండం పాతబస్తీ ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి.

# డోంట్..కేర్

- -నగరంలో ఫైర్ ఎన్‌ఓసి లేని పలు ప్రైవేట్ ఆసుపత్రులు
- -రాజకీయ పరపతితో అనుమతులు పొందిన పలు యాజమాన్యాలు
- -సాధారణ తనిఖీల్లో నోటీసులతో సరిపెడుతున్న అధికారులు
- -ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావిడి
- -జీహెచ్ఎంసి పరిధిలో 1700లకుపైగా ఆసుపత్రులు




**హైదరాబాద్,డిసెంబరు 24,ప్రభాతవార్త:** ధనార్జనే ధ్యేయంగా ఆసుపత్రులు యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. అవినీతికి మరిగిన వివిధ శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా లేకపోయినా బహుళ అంతస్తుల కార్పొరేట్ ఆసుప త్రుల,క్లినిక్‌లకు అనుమతులిచ్చేస్తున్నారు. ఇక ఆయా శాఖల అనుమతులు లేకపోయినా చేతులు తడపడంతో చూసీ చూడనట్లుగా ఉత్తుత్తి నోటిసులతో సరిపెడుతున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఏవైనా విషాద ఘటలు జరిగినప్పుడు మాత్రం హడావిడి చేస్తున్న పరిస్థితులు సర్వసాధారణంగా మారాయి. హైదరాబాద్‌లోని 90శాతం హాస్పిటళ్లు ఫైర్‌సేఫ్టీ నిబంధనలు సక్రమంగా పాటించడం లేదు. ఈవిషయంపై గతంలో కొరడా ఝులిపించినప్పటికీ ఫలితం లేకపోయింది. జీహెచ్ఎంసి రికార్డుల ప్రకారం 1700 హాస్పిటళ్లు 90శాతం హాస్పిటళ్లు ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలకు సరిపడా ఉండకపోడం గమనార్హం. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్,విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) హాస్పిటళ్లకు నోటీసులు జారీ చేసింది. ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించకపోతే..కఠిన చర్యలు తీసుకుంటామని..క్రిమినల్ కేసులు సైతం నమోదు చేసి భవనాలను సీల్ చేస్తామని హెచ్చరించింది. దీంతో 1013 హాస్పిటళ్లు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించామని 2018 అక్టోబర్‌లో సెల్ ఫ్డిక్లరేషన్ ఫామ్‌లను జీహెచ్ఎంసికి సబ్‌మిట్ చేశాయి. హాస్పిటళ్లు అందజేసిన వివరాలను పరిశీలించి అంతా సక్రమంగా ఉంటే నోఆబ్జక్షన్ సర్టిఫికేట్ జారీ చేయాలని,నిబంధనలు పాటించని హాస్పిటల్ భవనాలను సీల్ చేయాలని భావించారు. కానీ అది మధ్యలోనే ఆగిపోయింది.

### ఇవి తప ్పనిసరి..

ఆసుపత్రులు వాణిజ్యసముదాయాల చుట్టూ 4మీటర్ల ఖాళీ స్థలం వదలాలి. భవనాలు ముందు అద్దాలతో మూసివేయకుండా గాలి,వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. ప్రతి భవనంలో పదివేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులు లేదా సంపులు ఉండాలి. నీటిని తోడటానికి మోటర్లు అమర్చాలి. నియంత్రిక ఉంటే చుట్టూ కంచే ఏర్పాటు చేయాలి. 45లీటర్ల ఫోమ్‌ట్రాలీ కంకరతో సోప్‌పిట్ ఏర్పాటు చేసుకోవాలి. అత వ్యవసర వేళల్లో ఉపయోగించుక ఓవడానికి రెండో మెట్ల దారి ఉండాలి. అధికంగా విద్యుత్ వచ్చినప్పుడు సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్ల ఏర్పాటు చేసుకోవాలి. ఆసుపత్రులు,షాపింగ్ కా ంప్లెక్స్‌లు హోటళ్లలో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక సిబ్బంది ఆరు నెలలకోసారి మాక్‌డ్రిల్ చేసి చూపించాలి.

## ఎమ్మెల్యే లాస్యకు తప్పిన ప్రమాదం



లిఫ్ట్‌లో ప్రమాదం నుంచి బయటపడ్డ ఎమ్మెల్యే లాస్యతో పాటు మరో ఎనమితి మంది

**కంటోన్మెంట్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడింది. ఈ సంఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. బోయిన్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి వారి ్షకోత ్సవ వేడు కలకు ముఖ్యఅతిధిగా హాజరైంది. ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ నుంచి 3వ ఫ్లోర్‌కు వెళ్లేందుకు లిఫ్ట్ ఎమ్మెల్యే లాసన్యతో పాటు మరో 8 మంది లిఫ్ట్ ఎక్కారు. ఓవర్ లోడ్,ససాంకేతిక లోపంతో లిఫ్ట్ షెల్లార్‌లోకి వెళ్లిపోయింది. దీంతో 15 నిమిషాల పాటు ఎమ్మెల్యేలిఫ్ట్‌లో ఇరుక్కుపోయారు. ఇనుప రాడ్ సహాయంతో లిఫ్ట్ డోర్‌లను పగుల గొట్టి లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన ఎ మ్మెల్యే లాస్య, ఆమె అక్క నివేదిత, మాజీ బోర్డు ససభ్యుడు పాండు యా దవ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, గన్‌మెన్‌లు, ఆసుపత్రి ఎండి నంద కిషోర సతీమణి బయటకు తీశారు. లిఫ్ట్‌లో ఇరుక్కు పోయిన వారికి ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## గాయపడ్డ ఏఎస్ఐ మృతి

### -మృత్యుతో 43 రోజులు పోరాడి తుదిశ్వాస..

**ఎల్‌బినగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై వెళ్తూ కింద పడిపోయిన షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ 43 రోజులపాటు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చైతన్యపురి ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. మన్సురాబాద్‌లో నివాసం ఉంటూ వనస్థలిపురం షీ టీం ఇన్చార్జి రాజేందర్‌రెడ్డి నవంబర్ 11వ తేదీన నాగోల్ ఫ్లైఓవర్ రోడ్డుపై స్కిడ్ అయి ద్విచక్ర వాహనం నుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజేందర్‌రెడ్డి తలకు తీవ్ర గాయం అయింది. తీవ్ర గాయాలతో ఉన్న ఏఎస్ఐని నాగోల్ ఆసుపత్రిలో చికిత్స చేయించిన ఫలితం కనిపించలేదు. దీంతో బంజారాహిల్స్‌లోని న్యూరో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. గత 43 రోజులుగా మృత్యువుతో పోరాడిన రాజేందర్‌రెడ్డి ఆదివారం తుదిశ్వాస విడిచాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆదిభట్ల పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్‌రెడ్డిని అధికారులు షీ టీంకు అటాచ్ చేశారు. రాజేందర్‌రెడ్డి మృతి పట్ల పలువురు పోలీసులు తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## భారత శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి చాటిన వ్యక్తి అటల్ బిహారి వాజ్‌పేయి

### - కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ముషీరాబాద్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** కార్గిల్ విజయం, పోఖ్రాన్ అణుపరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థ్యాలు చాటిన వ్యక్తి అల్‌బిహారి వాజ్‌పేయి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం భారత్ సేవాశ్రం సంఘ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం, భారతీయ జనతాపార్టీతో పాటు దేశంలోని అనేక విద్యా సంస్థల తరఫున వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వాజ్‌పేయి హయాంలో ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలతో భారత్ అనేక విధాలుగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. వాజ్‌పేయి స్ఫూర్తి బాటలో నీతివంతమైన, అవినీతి రహిత, సమర్థవంతమైన, ఆదర్శవంతమైన పాలనను నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. సుపరిపాలనతో నవభారత నిర్మాణానికి పునాది వేసిన వాజ్‌పేయి జయంతి దినోత్సవాన్ని గుడ్ గవర్నెన్స్‌డేగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. 25వ తేదీ క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని, మనమంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకెళ్లి దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దుకునేందుకు కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భారత్ సేవాసంఘ్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి మునీశ్వరానంద,వెంకటేశ్వరనంద పాల్గొన్నారు.

## ప్రపంచమంతా క్రిస్మస్ వేడుకలు : ఎమ్మెల్యే తలసాని




క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్,డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ప్రపంచమంతా గొప్పగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ఆదివారం వెసస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో క్రైస్తవుల ప్రముఖుల ససమక్షంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన చర్చి ఫాస్టర్లు తలససానిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమలత, మహేశ్వరీ, లక్ష్మిబాల్ రెడ్డి, విజయ్,ఫ్రాంక్లీన్,ప్రశాంత్, రాజ్‌గోపాల్,జయరాజ్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు హెబ్రోన్ చర్చ్ ముస్తాబు

**చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ప్రముఖ క్రైస్తవ ఆధ్యాత్మికవేత్త బ్రదర్ భక్తసింగ్ 1956లో స్థాపించిన గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లోని హెబ్రోన్‌చర్చ్‌లో ఆదివారం క్రిస్మస్ వేడుకలను సొసైటీ చైర్మన్, దైవసేవకులు బ్రదర్ జోసెఫ్ కురియన్ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నారు. భక్తసింగ్ 2000 సంవత్సరం వరకు హెబ్రోన్‌చర్చ్‌కు విశేషంగా సేవలను అందించారని, ఆయన మరణించిన తర్వాత కూడా ఆయనతో కలిసి పనిచేసిన వారు సొసైటీని విజయవంతంగా నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. జంటనగరాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో క్రైస్తవులు 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రార్థనలుంటాయని, అదే రోజు సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలుంటాయని నిర్వాహకులు వివరించారు. క్రైస్తవులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.



గోల్కొండ క్రాస్ రోడ్స్‌లో హెబ్రోన్ చర్చ్

## సందర్శకులతో కళకళ లాడుతున్న
# పాతబస్తీలోని పర్యాటక కేంద్రాలు

### -జూపార్కును తిలకించిన 30 వేల మంది పర్యాటకులు



చార్మినార్‌లో సందర్శకుల రద్దీ

**చార్మినార్,డిసెంబరు 24 ప్రభాతవార్త :** వారం రోజుల నుంచి హైదరాబాద్ పాతనగరంలోని పర్యాటక కేంద్రాలు సందర్శకులతో కళకళ లాడుతున్నాయి.విద్యా సంస్థలకు క్రిస్మస్ సెలవులు కావటంతో తెలంగాణతో పాటు మహారాష్ట్ర,కేరళ,తమిళనాడు,ఆం ధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాలు నుంచి పర్యాటకులు పాతబస్తీలోని చార్మిత్రక చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం,చౌమహల్లా ప్యాలెస్, బహదూర్‌పురలోని నెహ్రూ జూలాజికల్ పార్కు,పురానీహవేలిలోని నిజాం మ్యూజియంను తిలకించటానికి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.పాతబస్తీకి వేలాది మంది సందర్శకులు తరలివస్తుండటంతో చార్మినార్ పరిసర ప్రాంతాలలో విపరీతమైన రద్దీ ఏర్పడింది.ఆదివారం చార్మినార్‌ను చూడటానికి వేలాది మంది పర్యాటకులు రావటంతో పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి.అద్భుతమైన చార్మినార్ అందాలు చూసి సందర్శకులు ఎంతో అనుభూతికి లోనవుతున్నారు.ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చార్మినార్ పర్యాటకులతో కళకళలాడింది.కాగా హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న జూపార్కును దాదాపు 30 వేల మంది పర్యాటకులు సందర్శించారని జూపార్కు అధికారులు వెల్లడించారు.జూపారు ్కలోని పులులు,ఏనుగులు,సింహాలు,నెమళ్లతో పాటు పక్షులను పర్యాటకులు ఎంతో ఉత్సాహంతో తిలకించారు.పర్యాకులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండ జూపార్కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉచిత బస్సు సౌకర్యం ఉండటంతో ఎక్కువ శాతం మహిళలు,బాలికలు చార్మినార్,జూపార్కు,సాలార్‌జంగ్ మ్యూజియంను తిలకించటానికి తరలి వచ్చారు.చార్మినార్ సమీపంలోని చౌమహల్లా ప్యాలెస్,అదే విధంగా పురానీహవేలీలోని నిజాం మ్యూజియంలో కూడ విపరీతమైన రద్దీ నెలకుంది.మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నప్పటికి పర్యాటకులు మాత్రం మాస్కులు ధరించలేదు.పర్యాటకులు రద్దీ కారణంగా పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి.



జూపార్కులో వేలాది మంది పర్యాటకులు

## ఉప్పల్‌కు చేరుకున్న అయోధ్యలోని రామయ్య పట్టాభిషేక మహోత్సవ అక్షింతలు



అయోధ్య రాముడి అక్షింతలను ఊరేగిస్తున్న బిజెపి నేతలు బాలచందర్

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** అయోధ్యలోని రామయ్య పట్టాభిషేక మహోత్సవంలో ఉపయోగించే శ్రీ రాముడి అక్షింతలు ఉప్పల్‌కు చేరుకున్నాయి. అయోధ్యలోని రామాలయం నిర్మాణం శ్రీకారం చుట్టి కొద్ది రోజుల క్రితమే పూర్తి చేశారు. ప్రధాని మోడీ సహకారంతో అయోధ్య రాముడి అక్షింతలు ప్రతి గ్రామానికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఆదివారం ఉప్పల్ రామాలయానికి అక్షింతలు చేరుకుని అక్కడి నుంచి చిలుకానగర్ శివాలయానికి తరలించారు. ఈ అక్షింతలను భక్తులు తమ పూజ గదిలో భద్రపర్చుకుని అయోధ్యలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ట రోజున కుటుంబ పెద్దల నుంచి ఆశీర్వాదం తీసుకోవాలని పేరొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భజరంగ్‌దళ్ అధ్యక్షుడు ముక్త నాగ రమేష్‌నాయుడు, కార్యదర్శి ముక్తేశ్వర్‌రెడ్డి, చిలుకానగర్ అక్షింతల ప్రముఖ్ సునీల్ నాయక్, ఉప్పల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, జి. శ్రీనివాస్‌శర్మ, సతీష్, గోనె శ్రీకాంత్, పాల్వంచ విఠల్, సత్యనారాయణ,సంఘీ స్వామి యాదవ్, భరత్‌రెడ్డి, పలువురు కాలనీ నేతలు, భక్తులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరినుండి పోటీ చేస్తే మధుయాష్కీని గెలిపిస్తాం : శ్రవణ్‌గౌడ్



మధుయాష్కిని కలిసిన కాంగ్రెస్ నేతలు...

**కుషాయిగూడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** మధుయాష్కీగౌడ్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తే అఖండ మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్, పోలేపాక అంజయ్య, పోలేగొని శ్రవణ్‌కుమార్‌గౌడ్‌లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతతో పాటు ప్రజల సంక్షేమ కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ అనుకూలతను అనుసరించి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంనుండి మధుయాష్కీగౌడ్‌ను పోటీ చేయాలని కాప్రా సర్కిల్ మీర్పేట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపైన్ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌ను సత్కరించి రాబోయే మల్కాజిగిరి పార్లమెంటరీ నుంచి పోటీ చేయాలని కోరడం జరిగింది. ఆహ్వానం పలికిన వారిలో కాప్రా 4వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, దినేష్, ఇంజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి నూతన ఇంఛార్జి దీపాదాస్ మున్షీకి గోపాల్‌రెడ్డి అభినందనలు

**సరూర్‌నగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా నియమితులైన దీపాదాస్ మున్షీకి మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాణిక్ రావు ఠాక్రే స్థానంలో పార్టీ అధిష్టానవర్గం దీపాదీస్ మున్షీని నియమించిన నేపథ్యంలో ఆమెను కలిసిన గోపాల్‌రెడ్డి పుష్పగుచ్ఛానిచ్చి అభినందనలు తెలిపారు.




దీపాదాస్ మున్షీకి పుష్ప గుచ్ఛానిస్తున్న సామిడి గోపాల్‌రెడ్డి

## శరవేగంగా కారిడార్ నిర్మాణ పనులు..!

### వాకింగ్, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు : అధికారుల తనిఖీలు

**ఉప్పల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్‌వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తాకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొంది పనులు చేపట్టారు. ఇందులో భాగంగా మాడల్ కారిడార్ నిర్మించతలపెట్టిన హబ్సిగూడనుంచి ఎల్‌బినగర్‌వరకు ఉన్న రహదారిని కొద్ది రోజుల క్రితం చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్, ఎస్ఇ అశోక్‌రెడ్డి, ఉప్పల్‌ఇంజనీర్ ఎల్.నాగేందర్, హయత్‌నగర్ ఇంజనీర్ రమేష్‌బాబు, ఎల్‌బినగర్ ఇంజనీర్ కోటేశ్వర్‌రావు పలువురు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పనులు తనిఖీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న కారిడార్ రహదారిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీఫ్‌ఇంజనీర్ జియావుద్దీన్ మాట్లాతుతూ హబ్సిగూడజంక్షన్ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాడల్ కారిడార్ పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. మాడల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా పాదచారులు నడిచేందుకు ప్రత్యేకంగా పుట్‌పాత్‌లు నిర్మిస్తామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా ఉదయం, సాయంత్రం నడక వ్యాయామంకోసం వాకర్స్‌కు ఉపయోగించుకునే విధంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. పచ్చదనంతోపాటు, సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించడం, ప్రయాణికులకు పచ్చదనం పెరిగి కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రత్యేక రహదారి పక్కనే సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఒక నిర్దిష్ట భాగంలో సైకిలిస్టులు, ఆటోమొబైల్ వాహనాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఉప్పల్ మున్సిపల్ ఇంజనీర్ నాగేందర్ తెలిపారు. చిన్న వాహనాల రాకపోకలకు సర్వీసు రోడ్డు ఉపయోగపడుతుందని, భారీ వాహనాలకు ప్రధాన రహదారులు ఉపయోగిస్తా రని, దీని వల్ల ట్రాఫిక్ సాఫీగా సాగడంతోపాటు, ప్రమాదాలు నివారించేందుకు వీలు అవుతుందన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభు త్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, నాగమణి, ఎఇ రాజ్‌కుమార్, వసంత, శ్వేతశ్రీ పాల్గొన్నారు.



తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనం చేసుకున్న బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు, మల్లాపూర్ పిపిరెడ్డి వృద్ధాశ్రమ ట్రస్ట్ చైర్మన్ పన్నాల పర్వత్‌రెడ్డి దంపతులు (సరూర్‌నగర్, ప్రభాతవార్త)

## శ్రీ అండాళ్ నిలయంలో ఘనంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రూపాదేవి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** మూసారాంబాగ్‌లోని శ్రీ అండాళ్ నిలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వాహకురాలు ఎ.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 2వ తేదీ మంగళవారం సౌభాగ్యవతులైన అండాల్ నిలయం భక్తులకు పసుపు, కుంకుమ, గాజులు, తాంబూల వితరణ కార్యక్రమం, 5వతేదీ శుక్రవారం మాతృశ్రీ రిందాదేవి తిరు నక్షత్రం సందర్భం గా మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం సాయంత్రం రదిందా శరణ్య నాట్యమండలి శ్రీమతి యశోద బృందంతో నాట్య ప్రదర్శన, 9వతేదీ మంగళవారం ఆండాళ్‌నిలయంలో దీపోత్సవం, 12వ తేదీన ఆండాళ్ తల్లికి నీరాటోత్సవం, అనంతరం 108వెండి గంగాళములతో అక్కార వడిశల్ విశేష ప్రసాద నివేదన, వితరణ, 14వ తేదీ ఆదివారం బోగి పండుగ, ఉదయం 10.30గంటలకు గోదా కళ్యాణం ప్రారంభం, సాయంత్రం తిరుప్పావై ఫలశృతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యమ్రాలను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు చైతన్యపురిలో అయ్యప్పస్వామి మహా పడిపూజ

**ఎల్‌బినగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజా మహోత్సవం సోమవారం సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నామని మొగుళ్ళపల్లి యువసేన నిర్వాహకుడు డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా తెలిపారు. లోకకళ్యాణార్థం నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమానికి ప్రముఖ అయ్యప్ప పూజ సేవకులు, గాన గాధర్వులు, బ్రహ్మశ్రీ రమణ గురుస్వామి నిర్వహణలో శ్రీ శ్రీధర్‌స్వామి పర్యవేక్షణలో చైతన్యపురి మెయిన్‌రోడ్ మెట్రో పిల్లర్ నెంబరు 1563 ఎదురుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 13యేళ్ల నుండి మహా పడిపూజ నిర్వహించి అయ్యప్పస్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేస్తారని తెలిపారు. అన్నప్రసాద దాతలకు స్వామి ఆశీస్సులు, చిరు సన్మానం కార్యక్రమం ఉంటుందన్నారు. మహా పడిపూజ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## పద్మశాలీల సంక్షేమం కోసం కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



శ్రీ మార్కండేయ పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల తధితరులు

**నాచారం, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** పద్మశాలిల సంక్షేమంకోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ మార్కండేయ పద్మశాలీ సంఘం ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామి పద్మశాలి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలిలకు తగినగుర్తింపు, గౌరవాన్ని ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కులస్థులందరు ఐక్యంగా ఉంటేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను కులస్థులు ఘనంగా సత్కరించారు. కులస్థుల సంక్షేమం, అభివృద్ధికోసం పనిచేసిన పలువురి పద్మశాలి సంఘం వారికి ఎమ్మెల్యే చేతులమీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ శ్రీ మార్యండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షులు బామిని అనంతరామ్, ప్రధాన కార్యదర్శి చిక్క నర్సింహ్మ, కోషాదికారి గుద్దంటి మారితిరామ్,వర్కింగ్ ప్రసిడెంట్ గంజి స్వామినాథన్, ఉపాధ్యక్షులు గూడ యాదగిరి, వనమాల వేణు, రాపోలు సతీష్, గాండ్ల శ్రీనివాసు, వనమాల బ్రహ్మమ్, సంయుక్త కార్యదర్శి చిక్క భిక్షపతి, ప్రతినిధులు కోమటి ప్రేమ్‌కుమార్, బామిని నిరంజన్, గజ్జారి శివకుమార్, పాలడుగు గోవిందు, బడుగు సాయికిరణ్, మచ్చ వెంకటేశం, గుర్రం వెంకటేషం, యాదగిరి, కోడూరి సూర్యప్రకాష్, దాసరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ఘనంగా వైకుంఠ ఏకాదశి



ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న మాజీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్

**సరూర్‌నగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం పూజలు ఘనంగా జరిగాయి. మండలంలోని జిల్లెలగూడ, మీర్‌పేట్, బడంగ్‌పేట్, బాలాపూర్, మామిడిపల్లి తదితర ప్రాంతాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడానికి భక్తులు తరలివచ్చారు. తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ మేయర్స్ అండ్ మున్సిపల్ చైర్మన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ నర్సింహాగౌడ్ కుటుంబ సమేతంగా జిల్లెలగూడలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.

**మీర్‌పేట్ శివసాయినగర్‌లో..**

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్‌లో గల శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఉదయం అష్టోత్తర నామాల అనంతరం స్వామి వారి దర్శనాలను ప్రారంభించారు. ఆలయ చైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు లక్ష్మీ గణపతిరావు పూజలు చేశారు. సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, వెంకట రమణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని క్రైస్తవ కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని విడుదల చేసిన ప్రకటనలో ఆమె క్రిస్మస్ మానవాళికి కరుణ, శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం బోధిస్తుందని అన్నారు. క్రైస్తవులు ఏసు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రార్థించడం గొప్ప విషయమని ఆమె అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని క్రైస్తవ కుటుంబాలు ఈ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## ఉప్పల్ గణేష్‌నగర్‌లో కళ్యాణరాముడి ముఖద్వారం ప్రారంభం : ఎమ్మెల్యే



కళ్యాణ రాముడి ముఖద్వారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ గణేష్‌నగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం 18వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం ముఖద్వారం కొత్తగా ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఆలయం ముఖద్వారాన్ని ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఆలయాల్లో ఎంతో ఉపయోగపడుతాయన్నారు. మానసిక ప్రశాంతను పెంచేందుకు భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కళ్యాణరాముడి ముఖ ద్వారం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. భక్తులు ఐక్యమత్యంతో ఉండి పూజలు చేసుకోవాలని, హనుమాన్ ఆలయం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గతంలో తన సోదరుడు అప్పటి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆలయ నిర్మాణానికి తగు చేయూత అందించారని, కాలనీవాసులు ఐక్యంగా ఉండి ముఖద్వారం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ మూలమంత్రం, సుదర్శన హోమం వేద పండితులతో నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొండ్రు హనుమంతు, వైస్ చైర్మన్, కాలనీ అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కమిటి కార్యదర్శి పోట్లూరి వెంకటేష్, సలహాదారులు వేముల సంతోష్‌రెడ్డి, జి.దేవేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, ఎల్లగోని శ్రీనివాస్‌గౌడ్, పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర చలన చిత్ర సలహా మండలి సభ్యుడిగా జక్క మోహన్‌రెడ్డి



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** మూసారాంబాగ్‌కు చెందిన సీనియర్ బిజెపి నాయకులు జక్క మోహనరెడ్డి కేంద్ర చలన చిత్ర సలహా మండలి సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే చిత్రాలు, సందేశాత్మక చిత్రాలను ప్రోత్సహించడానికి కృషి చేస్తామన్నారు. కాగా కేంద్ర చలన చిత్ర సలహా మండలి సభ్యుడిగా నియమితులైన జక్క మోహనరెడ్డిని ముసారాంబాగ్‌లోని ఆయన నివాసంలో డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ బిజెపి సినియర్ నాయకుడు మోహన్‌రెడ్డిని కేంద్ర చలన చిత్రం సలహామండలి సభ్యుడిగా నియమించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందడి సురేందర్ రెడ్డి, గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, వరప్రసాద్, సందీప్, సంతోష్, దినేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌నగర్‌లో సిసి రోడ్డు పనుల పరిశీలన : కార్పొరేటర్ బన్నాల గీత



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ ఆనంద్‌నగర్ కాలనీలో రూ.19లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆదివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. పనులవిషయంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూధన్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్‌నేతలు బన్నాల ప్రవీణ్,ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, బాలు, శ్యామ్ కాలనీ నేతలు రఘుపతిగౌడ్, సుదర్శన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్, అఫ్జల్‌గంజ్ ఆర్టీసి బస్సు సర్వీసు : మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి



చిలుకానగర్‌లో బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** చిలుకానగర్ నుంచి అఫ్జల్‌గంజ్ 3ఎస్ బస్సు సర్వీస్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీ నెరవేర్చుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగపడుతుందని, మహాలక్ష్మి పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగంరెడ్డి, అమరేశ్వరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, మంచాల రఘు, గండికోట గణేష్, ఎడ్ల అంజయ్య, ఎన్.మహేందర్, హుస్సేన్, పణి, దుండుగుల శంకర్, పస్తం శ్రీరాములు, పూర్ణ, తూర్పాటి జంగయ్య, శ్రవణ్, మెయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం భాస్కర డాన్స్ అకాడమీ గురువు స్వాతిక శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మ మురారి, ప్రణ్య, మూషిక వాహన, చిన్న శిశువు, పుష్పాంజలి, హనమాన్ చాలిసా, పేరణి కౌతం, బృందావన తిల్లాన, వందే మాతరం, కృష్ణాష్టమి, కుండపై నృత్యం తదితర అంశాలను కళాకారులు వేద, మేఘ, ఖ్యాతి, జాహ్నవి, అక్షిత, పూర్విక, ప్రజ్ఞ, తేజోమయ, పూజిత, విమశ్రీ, జాగృతి తదితరులు ప్రదర్శించి మెప్పించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## గడప గడపకు అయోధ్య అక్షింతల వితరణ



అక్షింతలు తీసుకు వెళుతున్న చింతల సురేందర్‌యాదవ్

**ఎల్‌బినగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర కార్యక్రమంలో భాగంగా పూజిత అక్షింతల వితరణమహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కోశాధికారి చింతల సురేందర్‌యాదవ్ తెలిపారు. అయోధ్య శ్రీరామ లాల మందిరంలో జనవరి 22వ తేదీన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన తెలిపారు. అయోధ్య శ్రీరామ మందిరం నుండి నాగోల్‌కి వచ్చినటువంటి పరమ పవిత్రమైన శ్రీరామ అక్షంతలను ఆదివారం గడప గడపకు వితరణ చేసినట్లు ఆయన తెలిపారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పిలుపు మేరకు సమావేశం నిర్వహించి రాముని సన్నిధిలో వారి పాదాలను తాకిన అక్షంతలు ప్రతి ఇంటికి చేర్చడానికి రామా భక్తులు పాల్గొని వితరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 1వతేదీ నుంచి 15వ వరకు పూజిత అక్షంతల వితరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డప్పు నరసింహ రాజు, వస్పరి మల్లేష్‌కురుమ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## డిఎస్ఎల్ మాల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని డిఎస్ఎల్ వర్చుమాల్‌లో క్రిస్మస్ సంబరాలు వైభవంగా జరుగుతున్నాయి. శీతాకాలపు వండర్‌ల్యాండ్ పండుగయిన క్రిస్మస్ సందర్భంగా డిఎస్ఎల్ వర్చుమాల్‌లో అతి పెద్ద స్నోమ్యాన్ అవిష్కరించారు. దీనిని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు అసక్తి కనబరుస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్ఎల్ మాల్ నిర్వహకులు మనోజ్ అగర్వాల్, రవీందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఏటా తమ మాల్‌లో ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవుల ఉత్సహాంలో చిన్నారులు, పెద్దలు ఆనందోత్సవాలో వేడుకలు చేసు కుంటున్నారని తెలిపారు. తమ మాల్‌లో స్నోమెన్ కాకుండా ఫాస్, విన్ పెస్టివల్ ది గ్రేటర్ ఉప్పల్ ఫాపింగ్ పెస్టివల్ కూడా కలిగి ఉన్నట్లు తెలిపారు. అత్యుత్తమంగా అలంకరించిన దుకాణదారుడికి రూ.50వేలు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, స్థానికులు పాల్గొన్నారు.



డిఎస్ఎల్ మాల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** రామంతాపూర్ మ్యాట్రిక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగాధర్ ముత్తయ్య 70 అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ముత్తయ్య కుటుంబానికి తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి కూడా తగు చేయూత అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, జి.ఎం.శ్రీనివాస్, శంకర్, చాంద్‌పాషా, బోసాని పవన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌నగర్ చర్చిలో నేడు క్రిస్మస్ వేడుకలు



విద్యుత్ దీపాల అలంకరణలో మోహన్‌నగర్ చర్చి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని సెంట్ మథుస్ ఫుల్ గోస్పాల్ మినిస్ట్రీస్ చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు సంఘ కాపరి రెవరెండ్ ఎం.దేవానంద్‌రాజశ్రీలు తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు క్రీస్తుకు సంబంధించిన సందేశాన్ని అందజేస్తామన్నారు. క్రీస్తును కొలుస్తూ చర్చిలో పలు బోధనలు, ఆటలు, పాటలు, భక్తి గీతాలను ఆలపిస్తామన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిని పూర్తిగా విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. క్రిస్మస్ వేడుకలలో సంఘ పెద్దలు ప్రసాద్, ప్రసన్న, సువర్ణ ప్రసాద్, కవిత, ప్రశాంత్, అనిల్‌కుమార్, పల్లవి, మోహన్‌గ్రేస్, రాహేలమ్మ, జయలక్ష్మి, సువార్తరాణి, ప్రసన్నపాల్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు.